క్లుప్తంగా

కృష్ణా డీఎంహెచ్‌ఓగా శర్మిష్ఠ


గీతాబాయి


శర్మిష్ఠ

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి.గీతాబాయి శనివారం బదిలీ అయ్యారు. ఆమె విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె స్థానంలో ఏలూరు జిల్లా డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్.శర్మిష్ఠను నియమించారు.

ఆకట్టుకున్న విచిత్ర వేషధారణ పోటీలు

నున్న(విజయవాడరూరల్): నున్న రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్‌లో శనివారం విద్యార్థులకు విచిత్ర వేషధారణ పోటీలు జరిగాయి. ప్రతి రోజూ విద్యార్థులు సమదుస్తులు (యూనిఫామ్) ధరించి స్కూల్‌కు వచ్చే విద్యార్థులు రకరకాల విచిత్ర వేషధారణలతో ఆనందోత్సాహాలతో పోటీల్లో పాల్గొనడంతో స్కూల్లో సందడి నెలకొంది. విద్యార్థుల్లో సాంకేతికతపై అవగాహన కల్పించే ఇస్రో, పోన్‌పే, రెయిన్‌బో, సేఫ్టీడ్రెస్, పోలీస్ డ్రెస్‌లతో విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, జోనల్ మేనేజర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గన్నవరం: స్థానిక శ్రీనగర్‌కాలనీలో ఎంజీఎన్ ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.18 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. తొలుత సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, ఉపసర్పంచ్ పాలడుగు నాని, సొసైటీ మాజీ అధ్యక్షుడు కాసరనేని రంగబాబు, మాజీ సర్పంచ్ బోయపాటి బసవపూర్ణయ్య, ఎంపీటీసీలు మద్దినేని వెంకటేశ్వరరావు, పడమట రంగారావు, ఎంపీడీఓ టి. స్వర్ణలత, అధికారులు పాల్గొన్నారు.

అంతర్ కళాశాలల పోటీలకు ఎంపిక

ఉయ్యూరు: రాష్ట్ర స్థాయి అంతర్ కళాశాలల పోటీలకు శ్రీజ్యోతి పాలిటెక్నిక్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల 27వ జిల్లా స్థాయి పాలిటెక్నిక్ కళాశాలల గేమ్స్, అండ్ స్పోర్ట్స్ మీట్ విజయవాడలో నిర్వహించారు. పోటీల్లో కలవపాముల జ్యోతి పాలిటెక్నిక్ కళాశాల నుంచి టేబుల్ టెన్నిస్, చెస్, పరుగుపందెం, వాలీబాల్, డిస్కస్ త్రోలో విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆయా విభాగాల్లో సత్తా చాటిన విద్యార్థులను రాష్ట్రస్థాయి అంతర్ కళాశాలల పోటీలకు ఎంపిక చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ జన్ను శివకుమార్ తెలిపారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సెక్రటరీ సూరపనేని వెంకటరమణ, ఏఓ మురళీకృష్ణ అభినందించారు.

29న ప్రపంచ మాదిగ దినోత్సవం

హనుమాన్‌జంక్షన్ రూరల్: ఇన్నామ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 7వ ప్రపంచ మాదిగ దినోత్సవాన్ని ఈ నెల 29న హనుమాన్‌జంక్షన్‌లో నిర్వహించనున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దం బాపిరాజు తెలిపారు. స్థానిక విజయవాడరోడ్డులోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఇంటలెక్చువల్ ఫోరం ఫర్ మాదిగాస్ (ఇన్నామ్) ప్రతినిధులు మీడియాతో మట్లాడారు. 7వ ప్రపంచ మాదిగ దినోత్సవం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మాదిగ సామాజిక వర్గీయులను వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో ప్రోత్సాహించే లక్ష్యంతో ఇన్నామ్ ఆధ్వర్యంలో నూతనంగా ఇంటర్నేషనల్ మాదిగ ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీస్ అనే ఆర్గనైజేషన్‌ను 29న ప్రారంభించనున్నట్లు గద్దం బాపిరాజు తెలిపారు. హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొలుసు పార్థసారథి, త్రిపుర డీజీపీ ఎస్.శ్రీధరరావు, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ టి.శివశంకర్, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వ్యాపారవేత్తలు హాజరుకానున్నారు. ఇన్నామ్ రాష్ట్ర అధ్యక్షుడు మట్టా విద్యార్థి, మాజీ ఎంపీపీ నిమ్మకూరి కిరణ్ కుమార్, సర్పంచ్ కాటూరు విజయభాస్కర్, సభ్యులు పాల్గొన్నారు.

వెయిటింగ్ హాల్ ప్రారంభం

హనుమానజంక్షన్ రూరల్: స్థానిక జ్యోతినగర్‌లోని జేఎంజే మహిళా జూనియర్ కాలేజీలో స్రవంతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయంతో రూ.7 లక్షల వ్యయంతో నిర్మించిన పేరెంట్స్ వెయిటింగ్ హాల్‌ను శనివారం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. పలు పాఠశాల్లో భవనాలు, వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేసిన స్రవంతి ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, శ్రీదేవి దంపతులను ఎమ్మెల్యే సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, వైద్యులు దుట్టా రామచంద్రరావు, చలమలశెట్టి రమేష్‌బాబు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, అన్నపూర్ణ ఏజెన్సీస్ అధినేత నూలు నరసింహారావు, ట్రస్ట్ సభ్యులు డాక్టర్ పొలవరపు కల్యాణ్ చక్రధర్, డాక్టర్ వీరమాచినేని స్వరాజ్యం, మేడేపూడి రామ్మోహనరావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు

జగనన్నకే సాధ్యం



- మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకల్లో వక్తలు
- గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల్లో సేవా కార్యక్రమాలు
- ఉత్సాహంగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు


పెనమలూరు మండలం కానూరులో జరిగిన వేడుకల్లో పాల్గొన్న అన్నే చిట్టిబాబు, దేవభక్తుని చక్రవర్తి

పెనమలూరు: రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి (చిట్టిబాబు) అన్నారు. కానూరులో జగనన్న పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తాడిగడప మున్సిపాలిటీ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అన్నే శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తొలుత పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. ఎన్నికల తరువాత మొదటిసారిగా జరిగిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిట్టిబాబు మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. సంక్షేమ, అభివృద్ధి చంద్రబాబు చరిత్రలో లేదన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి మాట్లాడుతూ రానున్న కాలంలో జగనన్ననే మరలా సీఎం అవుతారని, కార్యకర్తలు సైనికుల్లాపని చేయాలని పిలుపు నిచ్చారు. 500 మందికి రగ్గులు పంపిణీ చేశారు. వృద్ధుల ఆశ్రమం, అనాథ బాలికల హాస్టల్‌లో అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ నేతలు జి.ప్రణీత్‌కుమార్, పి.రాఘవరావు, పిడికిటి రామకోటేశ్వరరావు, గుమ్మడి విజయ్‌కుమార్, మాజీ ఎంపీటీసీలు చాంద్‌బాషా, పఠాన్‌అహ్మద్, నేతలు వేమూరి బాలకృష్ణ, మరీదు శ్రీనివారావు, ఫజల్‌హక్, లింగాల శోభన్‌బాబు, ఆదిశేషారావు, వరదీష్, అన్వేష్, లతీఫ్, వీరబాబు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో వేడుకలు..

పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి ఆధ్వర్యంలో గ్రామాలలో జగన్న జన్మదిన వేడుకలు ఘనంగా చేశారు. కానూరు వైఎస్సార్ సీపీ కార్యాయలంలో, గంగూరు సెంటర్‌లో, సనత్‌నగర్‌లో కేక్‌కట్ చేసి జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా చేశారు.

విజయవాడరూరల్: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఘనంగా జరిగాయి. నున్న గ్రామంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులు ముందుగా నివాళులర్పించి వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ యర్కారెడ్డి నాగిరెడ్డి, ఉపసర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పోలారెడ్డి ప్రసాద్‌రెడ్డి, బొంతు సరోజిని, నీటి సంఘం అధ్యక్షుడు కొరప్రోలు కృష్ణారెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ భీమవరపు ముత్తారెడ్డి, పార్టీ నాయకులు భీమవరపు శివరామిరెడ్డి, బొంతు సాంబిరెడ్డి, జూనపూడి కృష్ణ, కాటూరి నాగరాజు, దండు సుబ్రహ్మణ్యంరాజు, బొట్టా రామ్మోహనరెడ్డి, హుస్సేన్, పలువురు నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాతపాడు గ్రామంలో దళిత నేత కలపాల అబ్రహం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పి.నైనవరం గ్రామంలో రామకృష్ణ, వీరకోటయ్య, దావు సర్దార్, పండు ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంబాపురం గ్రామంలో పార్టీ కన్వీనర్ నల్లమోతు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తోడేటి కిరన్‌కుమార్, గొడ్డళ్ళ వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, కొమ్ము సుదర్శన్, చినమిషేక్ తదితరులు పాల్గొన్నారు.


వీరపనేనిగూడెంలో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ జేజమ్మ, నాయకులు


తేలప్రోలులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అన్నదానం


గొల్లగూడెంలో అన్నదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

కంకిపాడు: గొల్లగూడెం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుక శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ నేతలు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. గ్రామస్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని అగ్రిగోల్డ్ మాజీ చైర్మన్ నత్త వెంకటేశ్వరరావు, మండల పార్టీ నేత పిడికిటి రామకోటేశ్వరరావు, నాయకులు చుండూరు మోహన్ రావు, దేవరపల్లి అనిల్, జజ్జువరపు బాలాజీ, నత్త రమణ, మెండెం ప్రతీప్, అరుంధతి యూత్ ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ యువత పాల్గొన్నారు.

గన్నవరం: స్థానిక ఎస్సీ కాలనీలోని మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్‌ను జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ.గౌసాని, ఎస్సీ సెల్ నాయకులు నిడమర్తి రామారావు కట్ చేశారు. అనంతరం కాలనీవాసులకు స్వీట్లు పంపిణీ చేశారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నేతలు సర్నాల ఆంజనేయులు పాల్గొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పుట్టినరోజు కేక్‌ను జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి, వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి కట్ చేశారు. అనంతరం పలువురు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యులు దొడ్ల స్వర్ణకుమారి, తిరివీధి రవి, పార్టీ నేతలు మెండెం రాంబాబు, సూరెడ్డి మణిమ్మ, సామల ఆంజనేయులు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామవరప్పాడు: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాలో నిర్వహించారు. రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు, అభినమానులు, కార్యకర్తల మధ్య కేక్‌లను కట్ చేశారు. ఎనికేపాడులో వైఎస్సార్ సీపీ గౌడ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాదు శివరామకృష్ణ నివాస ప్రాంగణంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి కేక్‌ను కట్ చేశారు. రామవరప్పాడు సాయిబాబా ఆలయం వద్ద పార్టీ నాయకులు, అభిమానులు కేక్‌ను కట్ చేశారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్ సీపీ గౌడ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాదు శివరామకృష్ణ, ఎనికేపాడు సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు, నాయకులు కోనేరు సుబ్బారావు, జెడ్పీటీసీ కాకర్లమూడి సువర్ణరాజు, రామవరప్పాడు గ్రామ కన్వీనర్ సమ్మెట సాంబశివరావు, దూరు రత్నం, ఎనికేపాడులో ఎంపీటీసీలు రాచమళ్ల రత్నకుమారి, గంగుల శ్రీనివాసరావు, కలపాల భాను, నగుళ్ల కుమారి, రాచమళ్ల శ్రీనివాసరావు, నగుళ్ల సాంబయ్య, పూర్ణ, మున్నేశ్వరరావు, కలపాల సిరులు, మట్టా క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు: వైఎస్సార్ సీపీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు పలు గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. కంకిపాడులోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద వేడుకల్లో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జి.ప్రణీత్‌కుమార్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ బాకీ బాబు వితరణతో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కేక్ కట్‌చేసి, మిఠాయిలను పంచారు. జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి, పలు కార్పొరేషన్‌ల మాజీ డైరెక్టర్లు నక్కా శ్రీనివాసరావు, రామినేని రమాదేవి, పి.రాఘవరావు, మాజీ ఎంపీపీ మాదు శ్రీ హరిరాణి, వైస్ ఎంపీపీ కలపాల ప్రకాష్, అగ్రిబోర్డు మాజీ చైర్మన్ నత్తా వెంకటేశ్వరరావు, సీహెచ్‌సీ మాజీ చైర్మన్ మేదంద్రావు కుటుంబరావు, సర్పంచ్‌లు బాకీ రమణ, పి.శ్రీనివాసరావు, బాయిరెడ్డి నాగరాజు, చిప్పల రామదాసు, బొమ్మారెడ్డి శివనాగిరెడ్డి, ఎంపీటీసీలు చిట్టూరి ప్రసాద్, బూరగ బాలాజీ, నాయకులు కలపాల వజ్రాలు, లంకా వెంకయ్య, కొఠారి సాంబశివరావు, కలకోట ప్రసాద్‌రెడ్డి, కంకిపాటి రమేష్, కరీముల్లా, చిట్టూరి కోటయ్యబాబు, చాంద్‌బాషా, తంబాబత్తుల ఓంకారం, మరియబాబు, జోజిమేరీ పాల్గొన్నారు.

గన్నవరం రూరల్: వీరపనేనిగూడెంలో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. స్థానిక డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం సెంటర్‌లో కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు. సర్పంచ్ ఆరేపల్లి జేజమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు నందిపాటి సుబ్బారెడ్డి, బత్తుల లోకేష్ రెడ్డి, కుప్పిరెడ్డి జయప్రకాష్‌రెడ్డి, బత్తుల మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరు: మండలంలో పలు గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం నిర్వహించారు. తేలప్రోలులో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వింత శంకర్‌రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ తియ్యగూర రామిరెడ్డి పలువురు నాయకులతో కలిసీ పేద విద్యార్థులకు ఫ్రూట్స్ పంచిపెట్టారు. వింత శ్రీనివాసరెడ్డి, సాంబిరెడ్డి, సర్పంచ్ లాందిబోర, తదితర నాయకులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ రూరల్: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు హనుమాన్‌జంక్షన్‌లో శనివారం నిర్వహించారు. దయాల ఆశీర్వాదం ప్రాంగణంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ నేతృత్వంలో వేడుకలు జరిగాయి. జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్లు దయాల విజయనాయుడు, చిన్నాల సత్యగణేష్, ఎంపీటీసీ సభ్యుడు పడకల కోటేశ్వరరావు, పార్టీ నాయకులు కొడాలి సత్యప్రభాకర్, ఊసా జయప్రసాద్, తూము హరిబాబు, కోటా ప్రకాష్, మద్దాల కిన్ను పాల్గొన్నారు. బాపులపాడు మండలంలోని వీరవల్లిలో గ్రామ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు కోడెబోయిన బాబి, తొమ్మండ్రు రమేష్, బెజవాడ చందు, దారం బోస్, కోటా సతీష్ పాల్గొన్నారు.

ఉయ్యూరులో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు


ఉయ్యూరు బస్టాండు సెంటరులో కేక్ కట్ చేస్తున్న దేవభక్తుని చక్రవర్తి, ప్రణీత్‌కుమార్

ఉయ్యూరు: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఉయ్యూరులో ఘనంగా నిర్వహించారు. బస్టాండు సెంటరులోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. వైఎస్సార్ రచ్చబండ, కాకాని గిరిజన కాలనీ, తోట్లవల్లూరు రోడ్డులోని పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జి.ప్రణీత్‌కుమార్ ఆధ్వర్యంలో కాటూరులో దేవభక్తుని చక్రవర్తి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గురుకుల విద్యాలయంలో విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జి.ప్రణీత్‌కుమార్, వైద్య విభాగంరాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జంపాన పూర్ణిమ, సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, పట్టణ, మండల అధ్యక్షులు షేక్ అబు కలాం, దాసే రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ సోలే సురేష్, కౌన్సిలర్లు గుంజా సుధాకర్, రాజులపాటి చిన్ని, ఎంఏ బేగ్, గోన మదన్, కో ఆప్షన్ సభ్యుడు షేక్ ఖలీల్, నాయకులు అబ్దుల్ సద్దాం, అహ్మద్ ఖాన్, షేక్ ఇబ్రహీం, కాగితం రాంబాబు, పినమాల నాగకుమార్, గద్దం చైతన్య, దిరిశం ఇందిరా ప్రియదర్శిని, బ్రహ్మం, రమావత్ శ్రీకాంత్, ఊర నాగిన్, కోటయ్య చౌదరి, పవన్‌రాజు తదితరులు పాల్గొన్నారు. పెద ఓగిరాల, కలవపాముల, బొళ్లపాడు, ముదునూరు గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.


హనుమాన్‌జంక్షన్‌లో వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకల్లో వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు


నున్నలో వైఎస్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


గన్నవరం పార్టీ కార్యాలయంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ


ఎనికేపాడులో కేక్ కట్ చేస్తున్న మాదు శివరామకృష్ణ, సర్పంచ్ పూర్ణ


చిన్నారుల మధ్య జగన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్న ప్రణీత్ కుమార్

విష్ణుపురం కాలనీ వాసుల నిరసన


నిరసన తెలుపుతున్న కాలనీ వాసులు

పెనమలూరు: విష్ణుపురంకాలనీ అభివృద్ధిలో పాలకుల నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపిస్తూ ఆ కాలనీ వాసులు శనివారం తాడిగడప మున్సిపాలిటీ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ 25 సంవత్సరాల కిందట నిర్మించిన విష్ణుపురంకాలనీలో సమస్యలు పరిష్కారం చేయటంలో పాలకులు విఫలమయ్యారన్నారు. కాలనీ పక్కనే కృష్ణానది నీటి పైప్‌లైన్ ఉన్నా తమకు నీరు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో రహదారులను అభివృద్ధి చేయటం లేదని, గతంలో రోడ్ల అభివృద్ధికి రూ.40 లక్షలు మంజూరు చేసినా కాంట్రాక్టర్ నేటికీ రోడ్లు వేయలేక అసంపూర్తిగా వదిలేశాడన్నారు. సమస్యలపై ఎమ్మెల్యే, కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా న్యాయం చేయలేదని ఆరోపించారు. కాలనీ సమీపంలో ఉన్న ఇతర కాలనీల్లో రోడ్లు వేసి తమ కాలనీలో రోడ్లు ఎందుకు వేయటంలేదని ప్రశ్నించారు. సొంత నిధులతో తామే పలు మరమ్మతు పనులు చేసుకుంటున్నామన్నారు. జనవరి నెలలోపు పరిష్కారం చేయని పక్షంలో నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. కమిషనర్ భవానిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ కార్యాలయం వద్ద నినాదాలు చేశారు. కాలనీ అధ్యక్షుడు వై.నరసింహారావు, కార్యదర్శి చిగురుపాటి భాస్కరరావు, ఉపాధ్యక్షుడు ఎస్.వసంతరావు, కాలనీ వాసులు నిరసనలో పాల్గొన్నారు.

ఆలయ భూమిని రికార్డుల్లో నమోదు చేయాలి

అంబాపురం(విజయవాడరూరల్): అంబాపురం గ్రామంలో ఆర్ఎస్ నంబర్ 47/5లో శ్రీఆంజనేయ దేవస్థానానికి చెందిన 4.92 ఎకరాల భూమికి గాను 3.82 ఎకరాల భూమి మాత్రమే ఎల్‌పీ నంబరు 268లో నమోదు చేశారని, మిగిలిన ఎకరం పది సెంట్ల భూమిని కూడా రికార్డులో నమోదు చేయాలని దేవస్థానం కమిటీ అధ్యక్షుడు జి.రాములు, సర్పంచి గండికోట సీతయ్య, కమిటీ సభ్యులు కోరారు. ఎకరం పది సెంట్ల భూమిలో షెడ్లు నిర్మాణం చేసి ఉన్నందున వ్యవసాయ భూమిగా నమోదు చేయడం సాధ్యం కాదని షెడ్లు తొలగిస్తే నమోదు చేస్తామని ఆర్ఐ రాజేష్ తెలిపారు. 61/3లో 52 సెంట్ల భూమికి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని దేవమణి అనే వృద్ధురాలు దరఖాస్తు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే వారు, రైతులు, ఇళ్ల స్థలం కలిగిన వారు రెవెన్యూ రికార్డుల్లో తమ పేరు నమోదు చేయాలని దరఖాస్తు చేశారు. సర్పంచి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంపీటీసీ జోగా మల్లేశ్వరి, డీటీ బేబి సరోజిని, సర్వేయర్ జనార్దన్, దేవదాయశాఖ అధికారి సుబ్బారావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కంకిపాడు: అర్హులందరికీ రెవెన్యూ సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డెప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. నెప్పల్లి గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పట్టాదారు పాసుపుస్తకాలకు 2, కుల ధ్రువీకరణ పత్రం కోరుతూ ఒక అర్జీ వచ్చిందని తెలిపారు. సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా 'వాకర్స్' సెమీ క్రిస్మస్

గన్నవరం: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో శనివారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. క్రిస్మస్ కేక్‌ను వాకర్స్ పెద్దలతో కలిసి అసోసియేషన్ అధ్యక్షుడు కేవీఆర్ కిశోర్ కట్‌చేశారు. పాస్టర్ గుండ్రపు సురేష్ వాకర్స్‌కు క్రిస్మస్ సందేశం ఇచ్చారు. న్యాయవాది తిరివీధి వెంకయ్య, వాకర్స్ పెద్దలు ముక్కామల సుబ్బారావు, కేఎన్ బాబూరావు, పోలిమెట్ల జయరాజు, వడ్లమూడి జయకుమార్ పాల్గొన్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సగ్గుర్తి శ్రీనివాసరావును ఏకగ్రీంగా ఎన్నుకున్నారు.

పెనమలూరు: క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వికాస్ స్కూల్‌లో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. చిన్నారులు క్రిస్మస్ భక్తి గీతాలు ఆలపించి నృత్యం చేశారు. కరస్పాండెంట్ చిగురుపాటి వివేకానంద చిన్నారులకు క్రిస్మస్ పండుగ విశిష్టతను తెలిపారు.

రోడ్లు, డ్రెయిన్లకు రూ.54.16 కోట్లు మంజూరు

కంకిపాడు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆర్నెల్ల కాలంలో నియోజకవర్గంలో గణనీయమైన ప్రగతి చోటుచేసుకుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. కంకిపాడులోని టీడీపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. బోడె ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 393 రోడ్లు, డ్రెయిన్ల పనులకు రూ.54.16 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. తాడిగడప మున్సిపాలిటీకి రూ.20.83 కోట్లు, ఉయ్యూరు మున్సిపాలిటీకి రూ.2.18 కోట్లు, పెనమలూరు మండలంలో రూ.8.20 కోట్లు, కంకిపాడు మండలానికి రూ.10.47 కోట్లు, ఉయ్యూరు మండలానికి రూ.6.02 కోట్లు కేటాయించామన్నారు. ఆర్‌అండ్‌బీ రోడ్లకు రూ.6.46 కోట్లు కేటాయించామన్నారు. ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ దేవినేని రాజా, నాయకులు ముప్పారాజా, వెలగపూడి శంకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

ఉయ్యూరు: రోడ్లపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవని ఉయ్యూరు సీఐ రామారావు అన్నారు. కాటూరు రోడ్డులో వాహనాల పార్కింగ్‌పై శనివారం సర్వే నిర్వహించారు. వాహనాల పార్కింగ్, సెంట్రల్ పార్కింగ్‌లో కార్లు, రోడ్ల వెంబడి ద్విచక్రవాహనాలు, చిరు వ్యాపారాల నిర్వహణను పరిశీలించి కేసులు నమోదు చేశారు. ఎస్‌బీఐ ఎదురుగా రోడ్డుకు అడ్డంగా పార్కింగ్ చేయటంపై బ్యాంకు అధికారులకు సూచనలు చేశారు. సీఐ రామారావు మాట్లాడుతూ దుకాణదారులు పార్కింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తనిఖీల్లో ఎస్ఐ విశ్వనాథ్ పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసన

హనుమాన్‌జంక్షన్ రూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్‌షా తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ శరత్‌బాబు డిమాండ్ చేశారు. స్థానిక కేఎస్ టాకీస్‌రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శనివారం రాత్రి అందోళన నిర్వహించారు. మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి బెనర్జీ, తోకల నాగరాజు, కొమరవల్లి కిరణ్‌మూర్తి, ముత్యాల సువర్ణరాజు, కొత్తూరు అశోక్, వెలగపల్లి రమేష్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సహకారం అవసరం

పెనమలూరు: పీవీపీ సిద్ధార్థ కాలేజీ అభివృద్ధి చెందాలన్నా, ప్రస్తుత విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలన్నా పూర్వ విద్యార్థుల సహకారం చాలా అవసరమని పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండపల్లి శివాజీబాబు అన్నారు. కానూరు పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ శివాజీబాబు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సూచనలు, సలహాలు ప్రస్తుత విద్యార్థులకు ఉపయోగపడతాయన్నారు. పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు కె.సత్యేంద్రనాథ్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా గెస్టు లెక్చర్స్, వర్క్‌షాపులు నిర్వహిస్తున్నామన్నారు. కాలేజీలో 25 సంవత్సరాలుగా పని చేస్తున్న అధ్యాపకులు, సిబ్బందిని సన్మానించారు. సంఘ ఉపాధ్యక్షుడు ఎ.మన్మోహన్, అధ్యాపక కమిటీ అధ్యక్షుడు బధూనాయక్, పూర్వ విద్యార్థి పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

గన్నవరం రూరల్: మండలంలోని ముస్తాబాద సెయింట్ జోసఫ్స్ పాఠశాల మొదటి వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథి విశాఖపట్నం ప్రావిన్షియల్ సుపీరియర్ రెవరెండ్ రోస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రమీల పాఠశాల ప్రగతి నివేదిక సమర్పించారు. అతిథులను కరస్పాండెంట్ టీనా సత్కరించి మెమెంటోలను అందజేశారు. విచారణ గురువులు జోసఫ్ కాకాడ, సురేష్, సిస్టర్స్ అనిపాల్, బిందు పాల్గొన్నారు.

రూ.33.60 లక్షలతో అభివృద్ధి పనులకు ఆమోదం

ఉంగుటూరు: స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఎంపీపీ వడ్లమూడి సరోజిని అధ్యక్షతన సమావేశం జరిగింది. ఎంపీటీసీలు, సర్పంచులు ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షించారు. వివిధ పనులకు రూ.33.60 లక్షలు మంజూరుకు అమోదించారు. ఎంపీడీవో ఇ.సత్యకుమార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.